# అక్షర దర్బార్

www.aksharadarbar.com voice of the people

వెల ₹5

బుధవారం 02, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :47 | పేజీలు :05


## ఇల్లు అద్దెకు తీసుకుని వ్యభిచారం

- ఇతర రాష్ట్రాల యువతులతో దందా..
- సుబేదారిలో హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు
- నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు, రూ. 2450 నగదు, కండోమ్ పాకెట్స్ స్వాధీనం

– వివరాలు 6వ పేజీలో ..



## వృద్ధురాలిని నమ్మించి రూ. 3 లక్షలు చోరీ..

- బ్యాంక్ నుంచి డ్రాచేయగా కాజేసిన కేటుగాడు
- నిందితుడి కోసం పోలీసుల గాలింపు

– వివరాలు 6వ పేజీలో ..



## ఇద్దరు ఉద్యోగులపై వేటు..

2

- జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ సరెండర్
- విలువైన దస్త్రాల మాయంపై విచారణకు నిర్ణయం
- ఎంక్వైరీ అధికారులుగా అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్
- మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు వెల్లడి
- మాజీ కౌన్సిలర్ రికార్డు గదిలోకి వెళ్ళింది నిజమేనని స్పష్టం
- మున్సిపాలిటీ ఆఫీసులో దస్త్రాలు మాయంపై దుమారం
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో విలువైన దస్త్రాలు మాయం కావడంపై శాఖా పరమైన చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ఘటనలో తాజాగా ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులపై వేటుపడింది. ఒక జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ ను ఆర్డీఎంఏకు సరెండర్ చేసినట్లు పరకాల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం వెల్లడించారు. అంతేకాదు దస్త్రాలుమ మాయం అంశంపై విచారణ జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేసేందుకు ఇద్దరిని విచారణ అధికారులుగా నియమించినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రకటించారు. — అక్షరదర్బార్, పరకాల


## కాల్పులొద్దు..

- శాంతి చర్చలకు సిద్ధం
- మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన
- ప్రభుత్వాలు హత్యాకాండను ఆపాలి
- కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ..

4

మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. నిత్యం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని సంచలన ప్రకటన చేశారు. ఈమేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు. — అక్షరదర్బార్, వరంగల్





భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన

తేది : 28.3.2025.

శాంతి చర్చల కమిటీకి, దేశ ప్రజలకు విజ్ఞప్తి.

'మధ్యభారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలి, భారత ప్రభుత్వం-సీపీఐ (మావోయిస్టు) బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలి' అనే అంశంపై మార్చి 24న హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. నేటి స్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును, అది శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఈ సందర్భంగా, శాంతి చర్చల పట్ల మా పార్టీ వైఖరిని తెలియజేస్తున్నాం.

2024 జనవరిలో, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'కగార్' పేరుతో విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయి. ఆ సమయంలో ప్రజల్ని మోసగించడానికి ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి/హోంమంత్రి విజయ్ శర్మ 'మా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమే, మావోయిస్టులు చర్చలకు రావాలి' అని పదే పదే ప్రకటనలు చేసాడు. ఆ సందర్భంగా మా పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు మా పార్టీ శాంతి చర్చలకు సిద్ధమేనని తెలియజేసాడు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం, 'కగార్' పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేసాడు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాలన్నింటా, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ లో ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 400కు పైబడిన సంఖ్యలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయిల కమాండర్లను, సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేసాయి. ఇందులో 1/3 సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హత్య చేయబడ్డారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు మోపి జైళ్ల పాల్జేస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారమే సాధారణ ప్రజానీకాన్ని హత్య చేస్తున్నాయి. చుట్టివేసి-చంపివేసే (కార్డన్ అండ్ కిల్) ఆపరేషన్లలో చిక్కుకుంటున్న మా పార్టీకి, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన నిరాయుధ సభ్యులను, గాయపడి శత్రు సాయుధ బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీయ చిత్రహింసలకు గురిచేసి హత్య చేస్తున్నాయి. మహిళా కామ్రేడ్స్ ను సామూహిక అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నాయి. అందుకే ఈ యుద్ధాన్ని నరసంహారం (జీనోసైడ్) అంటున్నాం. ఈ యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించింది. విప్లవోద్యమ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగ వ్యతిరేకం. కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి గానీ, ప్రకటించక గానీ స్వంత దేశ ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగపు మౌలిక భావనలకే వ్యతిరేకం. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడం కోసమే, 'హిందూ రాష్ట్ర' ఏర్పాటు కోసమే బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఇతర రాజకీయ పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన 'వికసిత్ భారత్-హిందూరాష్ట్ర' ఎలా ఉంటుందనేది కగార్ యుద్ధం ద్వారా స్పష్టమవుతోంది. అది ఆదివాసుల, పేదల రక్తపుమడుగుల పునాదులపై నిర్మాణమవుతోంది. అది రేపు దేశంలోని రైతాంగపు భూముల్ని, ప్రాకృతిక వనరులను, మార్కెట్ ను, ప్రభుత్వ రంగ సంస్థలను దేశ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుంది. మతమైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్ధం చేస్తుంది. సమాఖ్య వ్యవస్థను నాశనం చేసి నియంతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని (ఆటోక్రటిక్ యూనిటరీ స్టేట్ ను) నిర్మిస్తుంది. తూర్పు, మధ్యభారతంలో మా పార్టీ నాయకత్వంలో ఆదివాసులు, వారితోపాటు తరతరాలుగా నివాసముంటున్న గైరాదివాసీ పేద ప్రజానీకం తమ జల్, జంగల్, జమీన్ పై అధికారం కోసం, స్వయంపాలన (అటానమి) కోసం, తమ సంస్కృతి-సాంప్రదాయాల రక్షణ కోసం, తమ మాతృ భాషల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తంగా సామ్రాజ్యవాద, దళారీ



## రజతోత్సవానికి అంకురార్పణ..

4లో

- బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు
- ఎల్కతుర్తిలోని సభా స్థలంలో పూజా కార్యక్రమాలు
- కేసీఆర్‌తో నిన్న ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల భేటీ
- సభను సక్సెస్ చేయాలంటూ అధినేత కీలక ఆదేశాలు
- మొత్తం 1213 ఎకరాల్లో పనులు ప్రారంభం

భారీ జన సమీకరణపై నేతల దృష్టి..

10 లక్షలకుపైగా వస్తారని అంచనా..

## ట్రైన్ కింద పడి కానిస్టేబుల్ మృతి

- ఖమ్మం జిల్లాలో విషాద ఘటన
- మృతుడు బండి కృష్ణ స్వస్థలం రెబ్బవరం



4

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంపు

ఈనెల 30 వరకు పొడిగిస్తూ సర్కార్ నిర్ణయం

3

## బీసీలపై మోదీ కుట్ర..

- బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన



3

www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ఇద్దరు ఉద్యోగులపై వేటు

- జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ సరెండర్
- విలువైన దస్త్రాల మాయంపై విచారణకు నిర్ణయం
- ఇంక్వైరీ అధికారులుగా అసిస్టెంట్ ఇంజనీర్, వార్డ్ ఆఫీసర్
- మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు వెల్లడి
- మాజీ కౌన్సిలర్ రికార్డు గదిలోకి వెళ్ళింది నిజమేనని స్పష్టం
- మున్సిపాలిటీ ఆఫీసులో దస్త్రాలు మాయంపై దుమారం
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షరదర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో విలువైన దస్త్రాలు మాయం కావడంపై శాఖా పరమైన చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ఘటనలో తాజాగా ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులపై వేటుపడింది. ఒక జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ ను ఆర్డీఎంఏకు సరెండర్ చేసినట్లు పరకాల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం వెల్లడించారు.

అంతేకాదు దస్త్రాలుమ మాయం అంశంపై విచారణ జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేసేందుకు ఇద్దరిని విచారణ అధికారులుగా నియమించినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రకటించారు. దస్త్రాలు మాయమైన రికార్డ్ గదిలోకి ఓ మాజీ కౌన్సిలర్ వెళ్ళింది నిజమేనని కూడా ఆయన స్పష్టం చేశారు. వారం రోజులకు క్రితం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో కొన్ని ముఖ్యమైన ఇంటి పర్మిషన్స్ పత్రాలతో కూడిన దస్త్రాలు మాయం కావడం, స్థానిక మాజీ కౌన్సిలర్ ఒకరు కార్యాలయంలోని రికార్డు గదిలోకి వెళ్లడం, ఈ క్రమంలో దస్త్రాలు మాయం కావడానికి బాధ్యులని జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ కు షోకాజు నోటీసులు జారీ కావడంపై మంగళవారం 'అక్షరదర్బార్' పత్రికలో 'మున్సిపాలిటీలో ఇంటి దొంగలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం స్థానికంగా దుమారం రేపింది. ప్రధానంగా మున్సిపల్ అధికారులు, ఉద్యోగుల్లో కలకలం సృష్టించింది. సమాచారం అందగానే అప్రమత్తమై రంగంలోకి దిగిన ఈ మున్సిపాలిటీ అధికారులు తమ కార్యాలయంలో దస్త్రాలు మాయం కావటాన్ని సీరియస్ గా తీసుకుంటున్నారు.

## సమగ్ర విచారణకు నిర్ణయం




దస్త్రాల మాయంపై మాజీ కౌన్సిలర్ ఒకరు ఏకంగా మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలోకి వెళ్లడం, అతనికి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ సహకరించటం, దస్త్రాలు మాయం కావడంపై సమగ్ర విచారణ జరిపించేందుకు మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు విచారణ అధికారులుగా పరకాల మున్సిపాలిటీలోని అసిస్టెంట్ ఇంజనీర్ రంజిత్, వార్డు ఆఫీసర్ రమాదేవిని నియమించినట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు 'అక్షరదర్బార్' కు చెప్పారు. కార్యాలయంలోని రికార్డు గదిలో దస్త్రాలు మాయమైన అంశంపై సదరు అధికారులు విచారణ జరిపి నివేదిక అందజేస్తారని ఆయన తెలిపారు. నివేదిక అందిన తర్వాత బాధ్యులపై స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు అందజేస్తామని, విచారణ నివేదిక అందిన తర్వాత రికార్డు గదిలోకి వెళ్లిన మాజీ కౌన్సిలర్ పైన కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని కమిషనర్ వెల్లడించారు. ప్రస్తుతం దస్త్రాల మాయం ఘటనలో బాధ్యులుగా భావిస్తూ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్ ను ఆర్డీఎంఏకు సరెండర్ చేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీ కార్యాలయంలోని రికార్డు గదిలో దస్త్రాలు మాయం కావటం, మాజీ కౌన్సిలర్ ఒకరు రికార్డు గదిలోకి వెళ్లిన అంశంపై స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. అయితే దస్త్రాల మాయం అంశంపై ప్రతిపక్షాలు మౌనంగా ఉంటుండటం స్థానికంగా చర్చనీయమైంది. మొత్తానికి ఈ దస్త్రాల మాయం వ్యవహారం ఎవరెవరి మెడకు చుట్టుకుంటుంది అనేది హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా కూపీ లాగితే ప్రస్తుతం సరెండర్ అయిన ఇద్దరిలో ఒక ఉద్యోగి అక్రమాల చిట్టా తీగ లాగితే డొంక కదిలేలా బయటకు వచ్చే అవకాశం ఉందనే చర్చ ఇక్కడ తెరపైకి వచ్చింది.



# భరత్ చందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

అక్షర దర్బార్,తొర్రూరు : మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు కాసం రంజిత్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల సతీష్, మండల నాయకుడు ఆకుతోట సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లికుదురు మండలానికి బీసీ రిజర్వేషన్ వస్తే ఆకుతోట సతీష్ కు జెడ్పీటీసీగా అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన భరత్ చందర్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు.

# రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచాలి

- ప్రజాస్వామ్య పరిరక్షణకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్
- అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు క్షమించరానిది
- చెల్పూర్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే గండ్ర




అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.



# రాజ్యాంగ రక్షణ కోసమే పరిరక్షణ పాదయాత్ర

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

అక్షర దర్బార్, దుగ్గొండి : రాజ్యాంగాన్ని కాపాడడం కోసమే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు బుధవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అభియన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని రాజ్యాంగ ప్రదక్షిణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం దేశమంతా చేపట్టామని ప్రతీ ఊరు,గడపకు బాపూజీ,జై భీమ్ లు చేసిన కృషి కనుమరుగవకుండా భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునే విదంగా స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం ప్రతి ఊరు,గడపకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హింగే రామారావు,దంజ్య నాయక్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్,ఒలిగే నర్సింగ రావు,క్లస్టర్ ఇంచార్జిలు చుక్కా రమేష్,హింగోలి రాజేశ్వర్ రావు,రాము,ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి,రొట్టె రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాదాసి సాంబయ్య,ST,బీసీ సెల్ అధ్యక్షులు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లోనే శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి,జిల్లా పార్టీ మహిళా కో ఆర్డినేటర్ కోతి మమత,మండల ఉపాధ్యక్షురాలు మునుకుంట్ల సుజాత,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు,సొసైటీ ఛైర్మెన్లు,డైరెక్టర్లు,వరంగల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్,నర్సంపేట బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పూర్ణ చారి




అక్షర దర్బార్, పరకాల : రాష్ట్రంలో పీఎం మోడీ గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం, 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపే విధంగా పరకాల పట్టణంలోని తొమ్మిదో వార్డులో బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, తొమ్మిదవ వార్డు మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి ప్లెక్సీ ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా రేషన్ షాప్ కి వచ్చే వినియోదారుల సౌకర్యార్థం చల్లని మంచినీటి వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పట్టణ నాయకులు సంగా పురుషోత్తం, వేముల అశోక్ , రేషన్ బియ్యం లబ్ధిదారులు, డీలర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంపు

## ఈనెల 30 వరకు పొడిగిస్తూ సర్కార్ నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎల్ఆర్ఎస్ రాయితీని ఈనెల 30 వరకు పొడిగిస్తూ నిర్ణయిం తీసుకుంది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సర్కారు ప్రకటించిన 25 శాతం రాయితీ గడువు సోమవారంతో ముగిసింది. ఆ తర్వాత స్థలాల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) కొనసాగ నున్నప్పటికీ రాయితీ మాత్రం వర్తించదు. దీంతో దర ఖాస్తుదారులు రాయితీని మరికొంత కాలం పొడిగిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు కారణాల వల్ల ఫీజు చెల్లింపులో ఇబ్బందులు తలెత్తాయని, టెక్నికల్ సమస్యలు కూడా తోడవడంతో తాము లబ్ధి పొందలేక పోయామని వాపోయారు. ఈ విజ్ఞప్తులను పరిశీలిం చిన రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీ గడువును ఈనెలాఖరు వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# విద్యార్థులకు సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు నిరంజన్



అక్షర దర్బార్, పరకాల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ చార్జి చేయడాన్ని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ భూములను కాపాడుతూ పర్యావరణాన్ని, మూగజీవా లను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# బీసీలపై మోడీ కుట్ర..

- బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన
- సంఘీభావం పలికిన పలు పార్టీల ఎంపీలు

అక్షరదర్బార్, ఢిల్లీ : బీసీలపై ప్రధాని మోడీ కుట్ర చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాద యాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెర వేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతి రేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరా గాంధీ ఇచ్చారన్నారు.

### వివిధ పార్టీల మద్దతు

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దతు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# ఘనంగా బొమ్మల కట్టయ్య జయంతి



అక్షర దర్బార్ చిట్యాల : దళిత బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన ప్రజారత్న అవార్డు గ్రహీత బొమ్మల కట్టయ్య 81వ జయంతి వేడుకలు చిట్యాల మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బొమ్మల కట్టయ్య చిత్ర పటానికి ఏవై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు ఆరే పెల్లి నర్సింహా రాములు రాజేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి శిశువు మృతి

## వైద్యుల తీరుపై కుటుంబ సభ్యుల ఆగ్రహం

అక్షర దర్బార్, తొర్రూరు : వైద్యం వికటించి నాలుగు నెలల శిశువు మృతి చెందిన ఘటన తొర్రూరు పట్టణ కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మహ బూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కోరుకొండప ల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ రజిత దంపతుల కు మారుడు అభిమన్యు అనే నాలుగు నెలల శిశువుకు జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు తొర్రూరులోని రోహిత్ పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. జ్వరానికి డాక్టర్ ఇంజక్షన్ ఇవ్వ డంతో ఫిట్స్ లాగా వచ్చి శిశువు మృతి చెందినట్లు తెలి పారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందాడని ఆరో పిస్తూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.



# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..

- ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్వినీరెడ్డి
- ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

అక్షరదర్బార్, వరంగల్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్న పేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పాద యాత్రలో ఎమ్మెల్యేతోపాటు ఇంచార్జి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – రాజేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించి సుమారు 2 కిలోమీటర్ల మేర యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... భారతదేశ రాజ్యాంగం అమలుకి వ చ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రా జ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత..

రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక పాదయాత్ర నిర్వహించారు పాలకుర్తి ఎమ్మెల్యే యశ శ్వినిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ. పాదయాత్రలో ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదాలతో విజయవం తంగా ముగిసింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశ స్వినిరెడ్డి రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.




# కమ్యూనిస్టులే దేశభక్తులు

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

అక్షరదర్బార్, హన్మకొండ: కమ్యూని స్టులే దేశ భక్తులని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ రక్షణ కోసం వీరోచిత పోరాటాలు చేసి దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ జిల్లా సీపీఐ మహాసభల ఆహ్వాన సంఘ ఏర్పాటు సభకు తక్కళ్లపల్లి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం ఈడి, సిబిఐని వాడుకుంటూ ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తూ రాజ్యాంగాన్ని దుర్వి నియోగం చేస్తున్నదని ధ్వజమెత్తారు. మైనార్టీలపై దళితులపై దాడులు వెంటనే నిలిపివేయాలని లేకపోతే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్
- కేయూలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

అక్షరదర్బార్, కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థి లోకం తగిన బుద్ధి చెప్పాలని ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్కోవడానికి ప్రయత్నించడం, సెంట్రల్ వర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దాహనం చేశారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ .. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని విద్యార్థులు పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా కేసులు పెట్టడం సిగ్గు చేటని మండిపడ్డారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులు

# చెత్త రీసైక్లింగ్ పై అధ్యయనం

- జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు

అక్షరదర్బార్, వరంగల్: జీహెచ్ఎంసీ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను పరిశీలించారు. హైదరాబాద్‌లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. చెత్తతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు.



మాట్లాడుతున్న వరంగల్, హన్మకొండ కలెక్టర్లు



# రజతోత్సవానికి అంకురార్పణ..

- బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు
- ఎల్కతుర్తిలోని సభా స్థలంలో పూజా కార్యక్రమాలు
- కేసీఆర్‌తో నిన్న ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల భేటీ
- సభను సక్సెస్ చేయాలంటూ అధినేత కీలక ఆదేశాలు
- మొత్తం 1213 ఎకరాల్లో పనులు ప్రారంభం
- భారీ జన సమీకరణపై నేతల దృష్టి.. 10 లక్షలకుపైగా వస్తారని అంచనా..

అక్షరదర్బార్, వరంగల్: బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలను పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది, ఉమ్మడి జిల్లా నుంచే 2 లక్షల మందిని తరలించేలా జన సమీకరణపై నేతలు దృష్టి సారించారు. సభ, పార్కింగ్‌తోపాటు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు స్థలంలో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఇటీవల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితల సతీష్ బాబు, వినయ్ భాస్కర్ ఇతర నేతలంతా రూట్ మ్యాప్‌తో సభా స్థలాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా.. కేసీఆర్ ఆదేశాల మేరకు బుధవారం రజతోత్సవ సభ ప్రారంభ పనులకు ముఖ్య నేతలు అంకురార్పణ చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలంతా హాజరయ్యారు.

## కేసీఆర్ దిశానిర్దేశం

నిన్న ఎర్రవెల్లి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన అధినేత కేసీఆర్.. ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. జిల్లాకు చెందిన ముఖ్య నేతలకు బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభ స్థలానికి భూమి పూజ చేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని, సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని కేసీఆర్ చెప్పారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించారు.

## కనీవినీ ఎరుగని రీతిలో జరుపుతాం..

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈమేరకు బుధవారం రజతోత్సవ సభ ప్రారంభ పనులకు అంకురార్పణ చేశారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ... దేశంలో ఇప్పటి వరకు జరగని రీతిగా అతి పెద్ద సభను ఇక్కడ నిర్వహిం చబోతున్నామని అన్నారు. పార్టీ ఆవిర్భావం, రాష్ట్రాన్ని సాధించుకున్న తీరు, బంగారు తెలంగాణ ధ్యేయంగా ముందుకు సాగిన విధానాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. మరోసారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రి చేసే దిశగా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ రజతోత్సవ సభ ఉమ్మడి వరంగల్‌లో నిర్వహించనుండటం హర్షణీయమని, ప్రతి ఒక్క కార్యకర్త సభ విజయవంతం కోసం కృషిచేయాలని ఎర్రబెల్లి కోరారు.



# ట్రైన్ కింద పడి కానిస్టేబుల్ మృతి

- ఖమ్మం జిల్లాలో విషాద ఘటన
- మృతుడు బండి కృష్ణ స్వస్థలం రెబ్బవరం
- నేలకొండపల్లి పీఎస్ లో విధులు..



అక్షరదర్బార్, ఖమ్మం: ట్రైన్ కింద పడి కానిస్టేబుల్ మృతి చెందిన విషాద ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బండి కృష్ణ (39) ఖమ్మంలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కోసం వెతకగా అప్పటికే ట్రైన్ కింద పడి మృతి చెందాడు. కృష్ణ స్వస్థలం వైరా మండలం రెబ్బవరం. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాల్పులొద్దు..

- శాంతి చర్చలకు సిద్ధం
- మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన
- ప్రభుత్వాలు హత్యాకాండను ఆపాలి
- కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ..

అక్షరదర్బార్, వరంగల్: మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. నిత్యం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని సంచలన ప్రకటన చేశారు. ఈమేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## వరుస ఎదురుదెబ్బలు..

కొంతకాలంగా కేంద్ర బలగాలు మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 5 రాష్ట్రాల్లోని అడవుల్లో నక్సలైట్లపై విరుచుకుపడుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ఎన్‌కౌంటర్లు జరగ్గా.. వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వచ్చే ఏడాది ఆగస్టు నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా అంతం చేస్తామని శపథం చేసిన కేంద్రం.. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను ఉధృతంగా అమలు చేస్తోంది. ఈనేపథ్యంలో దండకారణ్యంలో యుద్ధవాతావరణం నెలకొంది. ఈక్రమంలోనే శాంతి చర్చలకు తాము సిద్ధమంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖ విడుదల చేయడం చర్చనీయాంశమైంది. కాగా, ఈ ఏడాది మూడు నెలల్లోనే వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 130 మందికిపైగా మావోయిస్టులు మృతిచెందారు. ఒక్క బస్తర్ ప్రాంతంలోనే 116 మంది చనిపోయారు. గతవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 30 మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు.

# రిజెక్ట్ రైస్ యాక్సెప్ట్ పై ఆరా

- రంగంలోకి నిఘా విభాగాల అధికారులు
- నాణ్యతలేని బియ్యం డెలివరీపై సమాచార సేకరణ
- సీఎంఆర్ పాసింగ్ లో అక్రమాలపై ఉన్నతాధికారుల సీరియస్
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్



అక్షరదర్బార్, హనుమకొండ : నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే పౌరసరఫరాల సంస్థ అధికారులు పాస్ చేసిన వ్యవహారంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. నాణ్యత లేని బియ్యాన్ని రిజెక్ట్ చేసింది ఎవరు? తర్వాత వాటినే యాక్సెప్ట్ చేసిందెవరు, ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందని ఆరా తీస్తున్నట్లు సమాచారం. భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని ఓ బాయిల్డ్ రైస్ మిల్లర్ సీఎంఆర్ కింద డెలివరీ చేసేందుకు తెచ్చిన బియ్యాన్ని జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద పౌరసరఫరాల సంస్థ అధికారి పరీక్షలు జరిపి రిజెక్ట్ చేయటం, ఇదే బియ్యం వరంగల్ ఏనుమాములలోని భూపాలపల్లి పౌరసరఫరాల సంస్థ గోదాం వద్ద యాక్సెప్ట్ కావటం, వీటితోపాటు వరంగల్ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు ఈ జిల్లాలో ఓ గోదాం వద్ద డెలివరీ చేసిన సీఎంఆర్ ను నాణ్యత లేకపోయినా పాస్ చేయడంపై సోమ, మంగళవారం 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో రైస్ మిల్లర్లు కొందరు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని సన్నబియ్యాన్ని సీఎంఆర్ కింద డెలివరీ చేస్తుండటం, ఇందుకు పౌరసరఫరాల సంస్థలో గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు సహకరిస్తుండటాన్ని సర్కారు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లాలోని రెండు బాయిల్డ్ రైస్ మిల్లుల యజమానులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని సన్నబియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ గోదాం వద్దకు తరలించటం, ముందస్తు అవగాహనతో అధికారులు పరీక్షలు జరపకుండానే ఆ బియ్యాన్ని పాస్ చేయటం తాజాగా ఉన్నతాధికారుల దృష్టికీ వచ్చినట్లు సమాచారం. వరంగల్ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు కూడా ఇదే పని చేసినట్లు తెలియడంతో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు నాణ్యతలేని సన్నబియాన్ని సీఎంఆర్ కింద డెలివరీ చేయటంపై క్షేత్రస్థాయిలో కూపీ లాగుతున్నట్లు తెలిసింది. అంతేకాదు ఇంటెలిజెన్సీ, స్పెషల్ బ్రాంచ్, పౌరసరఫరాల సంస్థలోని నిఘా విభాగాల అధికారులు భూపాలపల్లి జిల్లాలోని ఇద్దరు బాయిల్డ్ రైస్ మిల్లర్లు, వరంగల్ జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు తాజాగా నాణ్యత లోపించిన సన్నబియాన్ని సీఎంఆర్ గా డెలివరీ చేసిన రైస్ ను పౌరసరఫరాల సంస్థ అధికారులు పరీక్షలు జరపకుండా పాస్ చేయటంపై లోతుగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. సమగ్ర సమాచారాన్ని సేకరించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు సమాచారం.

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## పెద్దకోడెపాకలో..

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాని కాపాడిన వీరుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ఉండాలని కోరారు. ఆయన వర్ధంతిని, జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీనివాస్ గౌడ్, తడక ఈశ్వరయ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, మూల రాజు గౌడ్, తడక శ్రీనివాస్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్, గట్టు దేవేందర్ గౌడ్, బొల్లెపల్లి బుచ్చన్న గౌడ్, కిరణ్ గౌడ్, శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, మార్క శ్రీను, మార్క స్వామి పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జీవితం ఆదర్శం

## బీజేపీ రాష్ట్ర నాయకులు గంగాధర జనార్ధన్

అక్షర దర్బార్,మరిపెడ : మహనీయుడు సర్దార్ పాపన్న జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని బీజేపీ రాష్ట్ర నాయకులు గంగాధర జనార్ధన్ అన్నారు. బుధవారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కోరారు. ప్రతి విద్యార్థి జాతీయ భావాలు అలవర్చుకుని దేశ సేవ కోసం పరితపించలన్నారు కార్యక్రమములో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ , పులి శ్రీనివాస్ మండల సారయ్య గంధసిరి వెంకన్న జక్కుల నాగరాజు వెన్నెసాగర్ బొమ్మనపల్లి నాగరాజు పాల్గొన్నారు







# ఆ భూములపై రాద్ధాంతం తగదు

## - టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

అక్షరదర్బార్, ఢిల్లీ: హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలో400 ఎకరాల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుల్లో కొట్లాడి సాధించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు అవి హెచ్ సీయూ భూములని రాద్ధాంతం చేయడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వాస్తవానికి ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 2003లో ఐఎంజీ అకాడమీస్ సంస్థకు కేటాయించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐఎంజీ అకాడమీస్ సంస్థకు భూమిని కేటాయించిన ఉత్తర్వులను రద్దు చేసి, 2006 నవంబరులో ఏపీ యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం, కల్చరల్ డిపార్టుమెంటుకు కేటాయించడం జరిగింది. అయితే, తమకు కేటాయించిన భూమి బదలాయింపు రద్దుపై ఐఎంజీ అకాడమీస్ సంస్థ 2006లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అందులో ప్రతివాదులుగా న్యాయ, శాసన వ్యవహారాలశాఖ, యూత్, టూరిజం, కల్చరల్ డిపార్టుమెంట్, క్రీడాశాఖ వీసీ, ఎండీతోపాటు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి తహసీల్దార్, పైన అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలను చేర్చడం జరిగింది. ఈరోజు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా ఆ భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీవి అయితే హెచ్ సీయూ అధికారులను కూడా కేసులో ప్రతివాదులుగా చేర్చేవారు కదా? దీన్నిబట్టి ఈ భూములు సెంట్రల్ యూనివర్సిటీవి కావని స్పష్టమవుతుందని బండి సుధాకర్ గౌడ్ వివరించారు.



# రాంపురం ఆలయానికి రూ.30వేల విరాళం

అక్షర దర్బార్,మరిపెడ : మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్వంలో ఏర్పాటు చేయనున్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు రూ.30 వేల విరాళం అందజేశారు. బుధవారం గ్రామానికి చెందిన యాదవ సంఘం కమిటీ సభ్యులు బీచ్ రాజుపల్లి గ్రామంలో నవీన్ రావును కలిసి విరాళం అందుకున్నారు. మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్,వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
02.04.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# ఇల్లు అద్దెకు తీసుకొని వ్యభిచారం

- ఇతర రాష్ట్రాల యువతులతో దందా..
- సుబేదారిలో హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు
- నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు, రూ. 2450 నగదు, కండోమ్ పాకెట్స్ స్వాధీనం



అక్షరదర్బార్, వరంగల్: హన్మకొండలో పోలీసులు హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేశారు. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధి పోస్టల్ కాలనీలోని ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను, విటులను టాస్క్ ఫోర్స్, సుబేదరి పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సుబేదారి పోస్టల్ కాలనీకి చెందిన మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రపించి సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా వ్యభిచారం చేయిస్తుంది.ఈక్రమంలో జనగామకు జిల్లాకు చెందిన బంతిని అశోక్, బుక్క కర్ణాకర్, వడ్లకొండ రమేష్, బొల్లి శ్రీనివాస్‌తోపాటు కాజీపేటకు చెందిన ఇద్దరు మహిళలతో ఒప్పందం కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా దాడులు నిర్వహించారు. విటులతోపాటు వేలేరు మండలం షోడసపల్లికి చెందిన తిమ్మాపురం లలితను విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి 5 సెల్ ఫోన్లు, రూ. 2450 నగదు, కండోమ్ పాకెట్స్ స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు, ఆర్ ఎస్సై భాను ప్రకాష్, మిగితా సిబ్బందిని అభినందించారు.




పోలీసులకు చెబుతున్న బాధితురాలు

## వృద్ధురాలిని నమ్మించి రూ. 3 లక్షలు చోరీ..

- బ్యాంక్ నుంచి డ్రాచేయగా కాజేసిన కేటుగాడు
- నిందితుడి కోసం పోలీసుల గాలింపు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వరంగల్ ఉమ్మడి జిల్లాలో చోరీలు, చైన్‌స్నాచింగ్‌లు నిత్యకృత్యం అయ్యాయి. నిత్యం ఏదో ఓ చోట ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా.. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఇలాంటి ఘరానా మోసం వెలుగుచూసింది. వర్ధన్నపేటకు చెందిన నందనం భారతమ్మను నమ్మించి రూ. మూడు లక్షలు కాజేసిండు కేటుగాడు. వర్ధన్నపేట ఎస్‌బీఐ బ్యాంకులో రూ.3 లక్షలు డ్రా చేసి బయటకు వచ్చిన వృద్ధురాలితో మాటలు కలిపి బండిపై దిగబెడతానని నమ్మబలికి వృద్ధురాలిని తీసుకెళ్లిన దుండగుడు ఆమె వద్ద ఉన్న రూ.3 లక్షలు కాజేసి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.



పరామర్శిస్తున్న సోదా రామక్రిష్ణ

## పలువురిని పరామర్శించిన సోదా..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ 11వ వార్డులో సూదమల్ల రజినీకాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు పరమేశ్వర్ తండ్రి బొంబాయి ఆగయ్య దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ పరామర్శించారు. ఆయనతో పాటు సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, దొమ్మాటి బాబురావు, సూదమల్ల సురేందర్, విష్ణు, పరమేష్, శ్రీను, బొచ్చు సంపత్, బొబ్బిలి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గెట్ టుగెదర్ తో
# టచ్ లోకి మాజీ ప్రియుడు

- వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లల హత్య
- అమీన్ పూర్ పిల్లల మృతి కేసులో తల్లే విలన్



అక్షరదర్బార్, అమీన్‌పూర్ : అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషంపెట్టి ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

### భర్త జస్ట్ మిస్..

హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్ (పూర్వవిద్యార్థులసమ్మేళనం..) కు వెళ్లింది. అక్కడ ఓ పాత స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27న రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది.

## చిత్తశుద్ధితో పని చేస్తున్న ప్రభుత్వం

### మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

అక్షర దర్బార్, పరకాల : పేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 14వ వార్డులో ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్. ఈ సందర్భంగా మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటి సెల్ మాజీ అధ్యక్షుడు ఎండీ అలి,14వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమీనా, అశోక్, నాయకులు విజయ్, నజియా తదితరులు పాల్గొన్నారు.






## ముమ్మరంగా సన్న బియ్యం పంపిణీ

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం రెండో రోజు జిల్లాలో ముమ్మరంగా కొనసాగింది. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం భట్టుపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. పరకాల రాజిపేటలో తహసీల్దార్ విజయలక్ష్మి సన్న బియ్యం పంపిణీ చేశారు. జిల్లాలోని 14 మండలాల్లో 414 రేషన్ దుకాణాల ద్వారా సుమారు ఆరు లక్షల కేజీల సన్న బియ్యం పంపిణీ చేశారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915